తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
23 ఫిబ్రవరి 2025
పేజీలు : 08



# అడ్వెంచర్ క్యాంపుతో శారీరక ధృఢత్వం

- ఆత్మవిశ్వాసం.. నాయకత్వ లక్షణాలు
- యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్
- ఖిలా వరంగల్‌లో ఉత్సాహంగా అడ్వెంచర్ క్యాంపు





**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అడ్వెంచర్ క్యాంప్ శనివారం మృతి నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా "మై భారత్" ప్రోగ్రామ్ కింద వరంగల్ కోట, గుండు చెరువు పరిసర ప్రాంతంలో అడ్వెంచర్ క్యాంప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్రం ఉపదర్శకుడు చింతల అన్వేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ 'అడ్వెంచర్ క్యాంప్ ద్వారా శారీరక ధృఢత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పని చేసే నైపుణ్యం, సహకార భావన, సమస్యల పరిష్కార సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, భయాలను అధిగమించడం వంటివి అభివృద్ధి చెందుతాయి. ముఖ్యంగా, బాలికలు తమ సామర్థ్యాన్ని ఏ రంగంలోనైనా ప్రదర్శించవచ్చు" అని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ యువజన పురస్కార గ్రహీత మండల పరశురాములు (భారత ప్రభుత్వ పురస్కార విజేత) మాట్లాడుతూ 'అడ్వెంచర్ క్యాంప్ అనేది ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తూ, శారీరక, మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది వ్యక్తులను తమ పరిమితులను దాటి ముందుకు సాగేందుకు ప్రోత్సహించి, సహజ వాతావరణాన్ని మరింతగా అర్థం చేసుకునేలా చేస్తుంది" అని అన్నారు. ఇది భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'మై భారత్' కార్యక్రమం ద్వారా యువతకు గొప్ప వేదికగా మారుతోంది. ఇంకా, "భారత ప్రభుత్వం అంతర్జాతీయ యువ మార్పిడి కార్యక్రమాలను ప్రారంభించాలని కోరుతున్నాను" అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పర్యాటక అధికారి ఎం. శివాజీ, ప్రభుత్వ పింగ్లే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, డా. సువర్ణ (ఎన్సీసీ అధికారి), డా. మమత, డా. రత్నమాల (ఎన్ఎస్ఎస్ అధికారులు), డా. సురేశ్ బాబు, ఆర్. రాజేశ్వరి, అడ్వెంచర్ కోచ్‌లు పి. అన్విత, ఈశ్వర్ పాల్గొన్నారు. పింగ్లే డిగ్రీ కళాశాల విద్యార్థినుల కోసం రాక్ క్లైంబింగ్, లేడర్ క్లైంబింగ్, కయాకింగ్, టీమ్ బిల్డింగ్ వంటి మొత్తం అడ్వెంచర్ కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించారు.





# ప్రతిపక్షాలపై బురద చల్లడం సిగ్గుచేటు

- రాజలింగమూర్తి హత్యపై వెంటనే విచారణ వేగవంతం చేయాలి
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి

గణపురం, ఫిబ్రవరి 22 ( జనం సాక్షి ): బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్ర చేస్తున్నారని భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోల్సాని లక్ష్మీనరసింహా రావు,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల కుయుక్తులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటున్నారని హత్యతో సంబంధంలేని వ్యక్తులను కాంగ్రెస్ నాయకులు కుట్ర పండుతున్నారని హత్య విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని, హత్య కు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలు, పోలిసులు చెప్పున్నప్పటికి, కావాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు,మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని వారు అన్నారు. మీ పార్టీలో అంతర్గత స్వేచతో కొట్లాడుకునే మీరు ప్రజలను పక్కదారి పట్టించేందుకు చిల్లర మాటలు మానేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిపై ఇంకొకసారి నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసని, ప్రభుత్వంలో ఉన్నది మీరే కదా దమ్మెంటే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ పై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకొని, ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని మిగతా 2లో..

# దాడుల వెనుక దాగిన రహస్యం!

- అటవీశాఖలో వసూళ్ల పర్వం..?
- ఇప్పటికే రూ.5లక్షలు వసూలు..
- మరో రూ.2లక్షల కోసం దండయాత్ర..
- చక్రం తిప్పిన మహిళా అధికారిణి..
- ఆజంనగర్ ఘటనతో వెలుగు చూసిన వైనం..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సుమారు 30ఏళ్లుగా పంట సాగు చేసుకుంటున్న రైతులపై అటవీశాఖ అధికారులు ఇటీవలె చేసిన దాడుల వెనుక ముడుపుల రహస్యం దాగివుంది.. అటవీశాఖలో వసూళ్ల పర్వం కొనసాగుతుంది.. ఇప్పటికే ఓ మహిళా అధికారిణి చక్రం తిప్పి, పోడు భూములని బెదిరించి బాధిత రైతుల వద్ద రూ. 5లక్షల వరకు వసూలు చేసినట్లు బాధితులు చెబుతున్నారు.. ఒప్పందం ప్రకారం మరో రూ. 2లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకపోవడంతో పథకం ప్రకారం తమపై దండయాత్ర చేయించినట్లు రైతులు వాపోతున్నారు.. అటవీశాఖ అధికారులకు గతంలో ఎప్పుడు ఈ భూములు కనిపించలేదా, కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్న భూములపై ఇప్పుడు కొత్తగా అధికారులు ఒక్కసారిగా 50మందికి పైగా వెళ్లి వ్యూహాత్మకంగా రైతులపై దాడులు చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు13 ఎకరాల్లో గత 30సంవత్సరాల నుండి పోడు భూములు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గతంలోను ఫారెస్టు అధికారులు వస్తే ఎమ్మెల్యేకు చెప్పగా సంబంధిత అధికారులకు తగు సూచనలు చేయగా వదిలిపెట్టారు. గతంలో లాగే ఈ ఏడాది కూడా బాధిత రైతులు పత్తి పంట సాగు చేస్తున్నారు. అయితే ఇటీవలె బుధవారం ఫారెస్ట్ అధికారులు వారి సిబ్బందితో సుమారు 50మంది ఆజంనగర్ వెళ్లి రైతులతో ఘర్షణకు దిగారు. రైతుల భూముల వద్దకు వచ్చి ట్రెంచ్ కొడుతుండగా బాధిత రైతులు అడ్డుకోగా, రెండు వర్గాల మధ్య వాగ్వాదం పెరిగి తోపులాటకు దారి తీసింది. మహిళా అధికారులు కడుపులో తన్నుతూ పెల్లెం శారదను దారుణంగా కొట్టడంలో అక్కడే కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. బాధిత రైతులను తాళ్ళలో కట్టడి చేస్తూ, కర్రలతో రైతులను చితకబాదారు. అంతటితో ఆగకుండా కొండి శారద, పెట్టెం రజిత, పెట్టెం శ్రీను అను ముగ్గురిని తమ వాహనంలో బలవంతంగా ఎక్కించుకుని వెళ్లిపోయారు. అయితే ఈ దాడుల వెనుక ముడుపుల బాగోతం ఉన్నట్లు బాధిత రైతులు బాహాటంగానే వెల్లడించారు. గత కొన్నేళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న ఈ భూములు ఫారెస్టు పరిధిలో ఉన్నాయని బెదిరించి ఆజంనగర్ రేంజ్ పరిధిలోని అటవీ అధికారిణి మామూళ్ల కోసం ఒత్తిడి తీసుకురాగా రైతులందరం కలిసి రూ. ఏడు లక్షల ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు బాధితులు తెలిపారు. ఇందులో భాగంగా రూ. 5 లక్షలు ముట్టాయని, మిగితా రూ.రెండు లక్షలు ఇవ్వకపోవడంతో తమపై కక్ష కట్టి, సిబ్బందితో కలిసి దాడికి దిగి తమను తీవ్రంగా కొట్టినట్లు తెలిపారు. తాము కొత్తగా ఎక్కడా పోడు చేయలేదని, గత ముప్పై ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములపై ఇప్పుడు కొత్తగా వచ్చి మిగతా డబ్బులు ఇవ్వలేదనే అక్కసుతో దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా అటవీశాఖ అధికారులు ముడుపుల కోసం ఇంతటి నీచానికి దిగడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపితే మిగతా 2లో..

# జాతరను విజయవంతం చేయాలి

- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు ఉండాలి
- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



**పాలకుర్తి, ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** ఈ నెల 25 నుంచి మార్చి 1 వరకు జరిగే శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జనగాం అదనపు కలెక్టర్ రోహిత్సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులతో జాతర విజయవంతానికి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథులుగా జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి రోహిత్సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ జాతరలో విద్యుత్ లైట్లు ఏర్పాటు పూర్తి అయిందని, క్యూలైన్లు ఏర్పాటు కూడా పూర్తయ్యాయని తెలిపారు. జాతర జరిగే ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీటి ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. జాతరకు వచ్చే భక్తులకు తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు,ఫుడ్ సేఫ్టీ అధికారులతో ప్రతి రోజు లడ్డూ, ప్రసాదాలను పరీక్షలు చేయించాలని ఆదేశించారు. 4 చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. భక్తులకు నాణ్యతతో కూడిన అభిషేకం మెటీరియల్ సరఫరా చేయాలని ఆదేశించారు. కొబ్బరికాయలు, పూజా సమాగ్రి విక్రయించే టెండర్ దారుడు సమావేశానికి డుమ్మా కొట్టడంతో బినామీ దారుడైన ఆంజనేయులు అనే వ్యక్తి గతంలో దేవస్థానానికి ఇవ్వాల్సిన టెండర్ డబ్బులను ఎగ్గొట్టాడని సమావేశం దృష్టికి తీసుకురావడంతో ఈవో మోహన్ బాబు పై అదనపు కలెక్టర్ రోహిత్సింగ్ అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే దేవస్థానానికి రావలసిన బకాయి డబ్బులను చెల్లించాలని లేకుంటే బకాయి దారుని అస్తులు జప్తు చేయాలని ఈవోను ఆదేశించారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ జాతరలో ఎలాంటి ఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు నిర్వహిస్తామన్నారు. గర్భగుడిలో అబిషేకాలు త్వరితగతిన పూర్తి చేయాలని, డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ జాతరలో ఎలాంటి ఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు నిర్వహిస్తామన్నారు. గర్భగుడిలో అబిషేకాలు త్వరితగతిన పూర్తి చేయాలని, అందరం కలిసి జాతరను విజయవంతం చేద్దామని పేర్కొన్నారు. డీపీవో స్వరూప మాట్లాడుతూ శానిటేషన్ మెటీరియల్ను దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేస్తే. 120 మంది గ్రామ పం చాయతీ సిబ్బందిని జాతరలో పారిశుద్ధ్యం పనులు చేసేందుకు నియమిస్తామన్నారు. జాతరలో నిరంతరం కరెంటు ఉండేందుకు 260 కె.వి జనరేటర్ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు,ఈ సమావేశం లో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐ మహేందర్రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ సుధీర్, అరోబ్ల్యుఎస్ డీఈ సంధ్యారాణి, విద్యుత్ శాఖ డీఈ రాంబాబు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఏఈ ప్రశాంతి, ఈవో మోహన్ బాబు, డాక్టర్ సిద్దార్థరెడ్డి, ఏఈ రణదీర్, పీఆర్, డీఈ చారి, ప్రశాంతి, కొత్తపల్లి వెంకటయ్య, ఉన్నారు.




## తలనీలాల దొంగలు ఎవరు?

- తలనీలాలు అమ్మిన కొన్న వారిని గుర్తించి, కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి : ఆర్ఎస్పీ

**పర్వతగిరి ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలోని యాకూబ్ షావలి బాబా దర్గాలో భక్తులు సమర్పించిన తలనీలాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి టెండర్ లేకుండా అమ్మిన, కొన్న వారిని గుర్తించి జిల్లా అధికారులు కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని రెవల్యూ షనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాలు మాయం చేసి దాదాపు 60 లక్షల రూపాయలు దండుకున్న వారిని గుర్తించి, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారినీ విచారణ అధికారిగా నియమించినప్పటికీ ఇంతవరకు తలనీలాలు అమ్మినవారు, కొన్న వారిని గుర్తించకుండా విచారణ పేరుతో కాలయాపన చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. తలనీలాల కుంభకోణంపై విచారణ చేసినట్లయితే కుంభకోణానికి పాల్పడిన వారిని గుర్తించి వారిపై చట్ట ప్రకారం అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వల్లందాస్ కుమార్ ప్రశ్నించాడు.

## ప్రతిపక్షాలపై బురద చల్లడం సిగ్గుచేటు

కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గణపురం పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, కార్యదర్శి పేరాల దేవేందర్ రావు ,కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, సీనియర్ నాయకులు జన్నయ్య , బొట్ల స్వామి, మార్త సుధాకర్, గాజర్ల చింటూ ,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గంధం ఒ ధాకర్ , ధర్మరావుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజకుమార్, ఓదెల సాయి, చక్రి, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడుల వెనుక దాగిన రహస్యం!

మరిన్ని కుంభకోణాలు బయటపడే అవకాశాలున్నాయి. అటవీశాఖలో జరుగుతున్న ఈ ముడుపుల భాగోతంపై అధికారులు ఎలా స్పందించి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి..

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి22(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం ములకనూర్ గ్రామంలో ఇటీవల కొదురుపాక సమ్మయ్య గుండెపోటుతో మరణించారు. భీమదేవదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి.వారి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్,చిటుకూరి అనిల్,నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జి.. జితిన్ కుమార్




**దస్తూరాబాద్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** విద్యార్థులు చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలని ఖానాపూర్ జూనియర్ సివిల్ జడ్జి జితిన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం మండల న్యాయ విజ్ఞాన సదస్సు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థినులు వారి వారి కర్తవ్యాలను మరిచి పోకూడదని, నీ భవిష్యత్తు గురించి నువ్వే నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థినులు తమ జాగ్రత్త లో వారు ఉండాలని, మీపట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన మీరు మీ తల్లిదండ్రులకు తెలియచేయాలనీ లేదా పోలీస్ వారికైనా తెలియచేయాలనీ తెలిపారు. విద్యార్థులు చరవాణి ని వాడకూడదని, చరవాణి వల్లే చాలా మంది విద్యార్థులు పాడవుతున్నారని ఆయన అన్నారు. చరవాణి లో వచ్చే ఇంస్టాగ్రామ్, స్నాప్చట్ లాంటి వాటి వల్ల విద్యార్థులు చెడిపోయే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఎస్ ఐ శంకర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి అని వివరించి, వారి నుండి ఎలా రక్షించు కోవాలని అనే అంశం మీద అవగాహనా కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు ఎలా పాటించాలో తెలిపారు. విద్యార్థినులు వారి వారి తల్లిదండ్రులు బయటికి వెళ్ళేటప్పుడు తప్పకుండ శిరస్త్రానం ధరించేలా చూడాలని కోరారు. ఒకవేళ నిబంధనలు పాటించని వారిపై ఎటువంటి చర్యలు ఉంటాయి అనే అంశం మీద అవగాహన చేశారు. అనంతరం షీ టీం గురించి, 100 పోలీస్ ఆప్ ల గురించి అవగాహనా కల్పించారు. మీపట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన మీరు మీ తల్లిదండ్రులకు తెలియచేయాలనీ లేదా పోలీస్ వారికైనా తెలియచేయాలనీ తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ ఆర్ ఓ గీతారాణి, బార్ అధ్యక్షుడు సురేష్, గోవర్ధన్, కమలాకర్, లక్ష్మన్, పాషా, శివ, భారతి, ప్రధానోపాధ్యాయురాలు తిరుమల, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**కన్నాయిగూడెం ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్ని శనివారం రోజున జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు మరియు ములుగు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ న్నాయిగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని తనిఖీ చేయడం జరిగింది అందులో భాగంగా సిబ్బందితో సమావేశమై సమయపాలన పాటించాలని మరియు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు అన్ని రిజిస్టర్లను చూశారు ఎవరు కూడా డ్యూటీలకు గైహాజరు కాకూడదని తెలిపారు ఇందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్ డాక్టర్ సుచేత హెల్త్ ఎడ్యుకేట్ సుజాత స్టాఫ్ నర్స అజ్మీర ఓపి ఫార్మసిస్ట్ మనిషా ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ నీతి అయోగ్ రవిశ్ ఏఎన్ఎంలు లతా లక్ష్మి 108 సిబ్బంది 102 సిబ్బంది, కాంటిజెంట్ వర్కర్ సమ్మక్క నైట్ వాచ్మెన్ నరేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మహాముత్తారం ఫిబ్రవరి 22(జనం సాక్షి):** మండల కేంద్రంలో శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం లో భాగంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి గోడకు అంటించారు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారాలు చేస్తున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగ మల్ల దుర్గయ్య,గ్రామ కమిటి అధ్యక్షుడు ఎల్.రాజయ్య మాజీ పీఏసీఎస్ చైర్మెన్ రాజమల్లు మాజీ సర్పంచ్ ఓలపు శంకరయ్య, బోర్లగూడెం సుధాటి సుగుణాకర్ రావు మాజీ జెడ్పీటీసీ చిదం బాపు మహా ముత్తారం మాజీ సర్పంచ్ తాటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థులను గెలిపించండి

**బోథ్(సొనల) ఫిబ్రవరి 23(జనంసాక్షి) :** భాజపా పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా అంజిరెడ్డి ని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గా కొమురయ్య ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బోథ్ మండల భాజపా అధ్యక్షుడు రవీందర్ కోరారు. సోనల మండల కేంద్రంలో శనివారం పట్టభద్రులను కలుస్తూ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. హరీష్, రంజిత్ తదితరులు ఉన్నారు.

# తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికై దశలవారి పోరాటం

◆ తొర్రూరు ఆర్డీవో గణేష్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు



**తొర్రూరు టౌన్ , ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :**తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యంపై దశల వారి పోరాటాలను ఉధృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం రోజు తొర్రూర్ లో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.తొర్రూరు ప్రాంత సమస్యలపై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు.దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటంతో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగి పోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్‌టిఓ, ఫైర్ స్టేషన్, ఇరిగేషన్ ఆఫీస్‌తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్‌లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య వెంకట్ రెడ్డి, యాకన్న, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్, మురళి ,సంతోష్, నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

# ఎరువుల కోసం బారులు తీరిన రైతులు





**దస్తూరాబాద్,(జనంసాక్షి):** మండల కేంద్రంలోని పీఏసీఎస్ సొసైటీ కేంద్రంలో యురియా అందుబాటులో ఉంచడంతో శనివారం రైతులు అధిక సంఖ్యలో వచ్చి యూరియా బస్తాలు కొనుగోలు చేయుటకు బారులు తీరారు. చాలా రోజుల తరువాత ఈ బస్తాలు అందుబాటులో ఉండడం చెత ఒకేసారి రైతులు కేంద్రం వద్ద యూరియా కొరకు పడిగాపులు కాసారు. సిబ్బంది తక్కువగా ఉండడం, రైతులు తక్కువ సమయంలో ఎక్కువమంది రావటం వల్ల ఇబ్బందులు పడ్డామని రైతులు వాపోయారు. యూరియా కొరకు రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్‌లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు తీసుకుని రావటం, వాటిని నిలిపి ఉంచే స్థలం లేక కొంత ఇబ్బంది కలిగిందని రైతులు వాపోయారు. కేంద్రం దగ్గరలో స్థలం ఉండే విదంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వీటి వల్ల ఎవరికి ఇబ్బంది కలుగకూడదని రైతులు తెలిపారు.

# ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్ ప్రారంభం



**భూపాలపల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ఫిబ్రవరి 22, 23,24, శనివారం ,ఆదివారం ,సోమవారం నిర్వహిస్తున్నట్టు తెలియజేస్తూ ప్రారంభించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పాఠశాలల్లోలోని అన్ని మండలాలలో విద్యార్థులకు వారిలోని సృజనాత్మకతను వెలిగితీయడానికి ప్రతి సంవత్సరం లాగా నే ఈ సంవత్సరం కూడా అన్ని మండలాలలో నిర్వహించి. జిల్లా స్థాయిలో వారికి ప్రథమ, ద్వితీయ, బహుమతులను ప్రధానం చేస్తారని ప్రకటనలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు సకినాల వికాస్ తెలియజేశారు, జిల్లా కేంద్రంలోని ఎస్సార్ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ మహిళా విభాగం నాయకురాలు అస్త్ర పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకులు నందకిషోర్ , ప్రకాష్ , అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# పైపు లైన్ పగిలి నీరు వృధా



**దస్తూరాబాద్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):**మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనం పక్కన గల సీసీ రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి నీరు వృధాగా రోడ్డు పైకి వస్తున్నాయని, దీని వల్ల రోడ్డు పై వెళ్లే వారికి ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు వాపోయారు. చాలా రోజుల నుండి నీరు వృధాగా పోతున్న పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా పైపు లైన్ బాగు చేసి రోడ్డు పైకి నీరు రాకుండా చేయాలని కోరారు. గ్రామస్తులు, వాహనాలు అధిక సంఖ్యలో వెళ్లే మార్గం, వార సంత జరిగే ప్రదేశం, నిత్యం రద్దీతో ఉండే ప్రదేశం కాబట్టి అధికారులు తక్షణమే పైపు లైన్‌కి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** చెన్నారావపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కవి శిల్పా జగదీశ్ (ములుక సాంబయ్య)పదవ తంగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని శనివారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్సిల్స్, పెన్నులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షలో అత్యధిక మార్కులు పొందుటకు ఉపయోగపడే విలువైన బుక్స్ (లాస్ట్ మినిట్ రివిజన్ బుక్స్)ను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. పాపమ్మ, ఉపాధ్యాయులు రవి, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాస్ రెడ్డి, కౌసర్, మంజుల, ఆఫీస్ సిబ్బంది రాజశేఖర్, సునీల్, పద్మ, ఫౌండేషన్ సభ్యులు సిద్ధ కుమార్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

◆ పరకాల ఎస్ఐ శివ కృష్ణ



**పరకాల రూరల్, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పరకాల ఎస్సై శివ కృష్ణ అన్నారు. శనివారం రోజున ఎస్‌ఎఫ్‌ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ పరీక్ష పట్టణ కేంద్రంలోని శారద, లిటిల్ ఫ్లవర్, చైతన్య, ఎస్ఆర్ డిజి, బాలాజీ,స్కూల్స్‌లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎస్ఐ శివకృష్ణ హాజరై పరీక్ష పేపర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లి దండ్రులకు, తమ ఊరికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. సమాజ సేవలో ముందుండాలన్నారు. నేటి తరం యువత ,విద్యార్థులు చదివే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. చేడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శారద హై స్కూల్ చైర్మన్ సత్యనా రాయణ ,ఎస్ ఆర్‌డిజి ప్రిన్సిపల్ విజయ శ్రీ,,ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్ ,బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

# బల్దియా పరిధిలో అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్





**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి22(జనంసాక్షి):** జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే శనివారం బల్దియా పరిధిలోని పలు డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మించిన కాజీపేటలో సీసీ రోడ్డు డ్రైన్,రంగంపేటలో సిసి రోడ్డు డ్రైన్,శివనగర్‌లో సిసి రోడ్డు,35వ డివిజన్ ఏసి రెడ్డి నగర్ కాలనీ సీసీ రోడ్డు,ఉర్సు గుట్ట వద్ద వినాయక నిమజ్జన ప్రాంత పరిశీలించారు.కొనసాగుతున్న పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ప్రవీణ్ చంద్ర ఈఈలు శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ రాజ్ కుమార్, ఏఈలు రామన్న, హరికుమార్ ,రాగి శ్రీకాంత్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ దాతగా మల్లేష్ యాదవ్



**కడెం, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** కడెం మండలంలోని దిల్దార్ నగర్, సారంగాపూర్, ఎలగడ ప మూడు గ్రామాల మధ్య దట్టమైన అడవి ప్రాంతం కొండ గుహలో వెలిసిన శ్రీ అక్కకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మొన్న జరిగిన స్వామివారి కళ్యాణ జాతర మహోత్స వంలో అక్కడికి వచ్చిన భక్తులకి త్రాగడానికి త్రాగునిరు అందక చాలా ఇబ్బంది పడ్డారు. అది గమనించిన (ఎం.జి ఇంటర్నేషనల్) లక్ష్మీ సాగర్ గ్రామానికి చెందిన నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి ముడికె మల్లేష్ యాదవ్ ఆలయం వద్ద ఇకనుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గురువారం రోజు త్రాగునీరు వాటర్ ట్యాంక్ ని కట్టించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ. ఈ నీటి తోటి జాతర సందర్భంలో మనుషులకే కాకుండా రాబోయే ఎండాకాలంలో ప్రతి ఒక్క జీవికి ప్రాణరక్షణగా మారుతుందన్నారు. మల్లేష్ యాదవ్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

# వర్గీకరణ నివేదికను పున పరిశీలించాలి



**అదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన షామిమ్ అక్తర్ వర్గీకరణ బిల్లు నివేదికను పున సమిక్షించాలి అని కోరుతూ శనివారం జిల్లాకు చెందిన మాల సంఘం నేతలు ఎంఎల్ఏ వివేక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మాల ఉప కులాలకు తీరని అన్యాయం జరిగింది అని రాబోయే అసెంబ్లీ సమావేశలలో దీనిపై పున పరిశీలించాలి అని కోరారు. కార్యక్రమంలో SC వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్, బేర దేవన్న, ముల్కల రాజేశ్వర్, సింగరి అశోక్,మేదరి స్వామి, పాశం రాఘవేంద్ర, మరియు కూన రవి పాల్గొన్నారు.

# పదవులు కోరుకుంటే రావు ప్రజల మన్ననలు పొందితేనే అన్ని అవకాశాలు

◆ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్



**శాయంపేట, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ అవకాశాలు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం శాయంపేట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస, భాజాపా కలిసిపోయి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని అన్నారు. యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పినట్లు తెలిపారు. పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లే బాధ్యత గ్రామ నాయకులదే అన్నారు. వీలై నన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలని అన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చేస్తే ఊరుకునేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాసాని చంద్రప్రకాష్, చక్రపాణి, మారేపల్లి బుజ్జన్న ,చిందం రవి, మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ

◆ కొయ్యూరు ఎస్ఐ నరేష్



**మల్హార్, ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** ఫిబ్రవరి 27 న గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు మల్హార్ మండలనికి కొయ్యూరు గ్రామం లోని ఎం ఆర్ సి బిల్డింగ్ ను పోలింగ్ కేంద్రానికి కేటాయించారు. శనివారం రోజున కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ కేంద్రంలోని వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. దాదాపు ఈ పోలింగ్ కేంద్రంలో ఐదువందల అరవై గ్రాడ్యుయేట్ లు ఓటు హక్కు వినియోగించుకొన్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తాలేత్తకుండా రక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రీలోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

◆ జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, పి. నారాయణ బాబు



**భూపాలపల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):**మార్చి 08 న జరిగబోయే జాతీయ లోక్ అదాలత్ కంటే ముందు ఈనెల 26 నుండి మర్చి 07 వరకు ప్రీ లోక్ అదాలత్‌లు నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులు రాజి మార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, పి. నారాయణ బాబు తెలిపారు. రాజి మార్గంలో పెద్దఎత్తున కేసులు పరిష్కారం చేసే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్‌లు నిర్వహించడం జరుగుతుందని జడ్జి తెలిపారు. రాజి పడదగిన అన్ని సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్థి తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులు పరిష్కరించబడతాయని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతారణంలో ప్రజలు జీవించాలని వారు సూచించారు .

# ప్రాచీన కళలను బతికించుకోవాలి

◆ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, (జనంసాక్షి) :**ప్రాచీన కళలను బతికించుకోవాలని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్ అన్నారు. శనివారం ఆయన నెన్నెల మండలం మైలారం గ్రామంలో నిర్వహించబోయే చిరుతల రామాయణం నిర్వాహకులకు 5016 రూపాయల విరాళం అందించారు. ప్రాచీన కళలు అయిన బుర్ర కథ, ఒగ్గు కథ, చిరుతల రామాయణం, బాగోతంలాంటి ప్రాచీన కళలు నేడు మచ్చుకు కూడా కనిపించడం లేదని, ప్రాచీన కళలకు బతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నాటి కళలకు తిరిగి ప్రాణం పొసే ప్రయత్నం చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో చిరుతల రామాయణం నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**బోథ్,ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**సోనాల మండల కేంద్రంలోని శనివారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. .కార్యక్రమంలో బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ నాయకులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

◆ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, (జనంసాక్షి) :**అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి మండలంలోని బట్వాన్ పల్లి గ్రామంలో ఈనెల 16న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటిని కోల్పోయి రోడ్డున పడ్డ ఇడిగిరాల భీమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అగ్ని ప్రమాదం జరిగిన తీరును ఆయన బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకి కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరించి నిత్యవసర సరుకులు అందజేసిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని వారిని అభినందించారు. అగ్ని ప్రమాదంలో నిత్యవసర వస్తువులతోపాటు రెండు తులాల బంగారు నగలు, రూ 2 లక్షల నగదుతో పాటు తన కుమారుని డిగ్రీ సర్టిఫికెట్లు కాలిపోయాయని బాధితుడు భీమయ్య ఎంపీకి తన గోడు వెల్లబోసుకున్నారు. అధైర్యపడవద్దని, ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని భీమయ్య కుటుంబ సభ్యులకు ఎంపీ వంశీకృష్ణ హామీ ఇచ్చారు. అనంతరం బెల్లంపల్లిలోని కన్నాల రహదారిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలను ఆచరించాలి

◆ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** క్రీస్తు బోధనలను ఆచరించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మరాయిన్ పహాడ్ గ్రామంలో పునీత రాయప్ప దేవాలయం చర్చి బోధన పీఠ గ్రామ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు ఆశీస్సులు నర్సంపేట నియోజకవర్గ ప్రజలు, గ్రామ ప్రజలు, మండల ప్రజల పైన ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

# అలరించిన వీడ్కోలు సంబరాలు



**బోథ్, ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో వీడ్కోలు వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలిపారు. నృత్య వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏపిఓ జగదేవ్ రావు, కళాశాల ప్రత్యేక అధికారిని వనిత అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీఅభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**మహా ముత్తారం,(జనంసాక్షి):**ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. శనివారం ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రులనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మన ఆల్ఫోర్స్,, డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా బోర్లగూడెం ZPHS, స్కూల్లో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో డాక్టర్ వుట్కూరు నరేందర్ రెడ్డి గారికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో. సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటిసి లింగమల్ల దుర్గయ్య,PACS మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరు రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు నవరమ్ నాయక్, SC సెల్ మండల ఉపాధ్యక్షుడు, నూకల రవి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాటి లచ్చయ్య గౌడ్, ఓలపు శంకరయ్య, సుదాటి సుగుణాకర్ రావు, మారుపాక రాజేంద్రప్రసాద్, గుండాల మహేందర్, పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

◆ బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్



**బోథ్, ఫిబ్రవరి 23(జనంసాక్షి) :**క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిప్ అన్నారు. శనివారం మండలంలోని పట్నాపూర్ గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం దృఢత్వం కలుగుతుందని గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడాకారులు ఇలాంటి సాయం కావాలన్నా తనను సంప్రదించాలని కోరారు..కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, స్వామి సర్పంచ్లు శ్రీధర్ రెడ్డి, సుగుణ శంకర్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శ.. మండలంలోని పోచ్చేర గ్రామ మాజీ సర్పంచ్ దివాకర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల స్వర్గీస్తులయ్యారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

- ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలి
- టిడబ్ల్యూ జెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్



**ములుగు బ్యూరో,ఫిబ్రవరి 22(జనంసాక్షి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలనీ,ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలనీ టిడబ్ల్యూ జెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ పిలుపునిచారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చోరువ చూపాలని అన్నారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలో పిట్టల మధుసూదన్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పాత్రికేయులు పనిచేస్తూ దారిద్రరేఖకు దిగువన కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ,ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలోనూ జర్నలిస్టులదే కీలక పాత్ర అని అన్నారు. ఈ విధంగా ప్రజాసేవలో ఎందరో పాత్రికేయులు సంవత్సరాల తరబడి సేవలు అందిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమౌతమవుతున్నారని అన్నారు. సామాజికంగా నేడు రాజకీయ పార్టీలు, గుత్తేదారులు, చాలా ఇస్తున్న ఆధిపత్యంలో ఎందరో వర్కింగ్ జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. వయసు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులకు కూడ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పరిష్కారం కోసం ప్రభుత్వాల సాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులకు వ్యవస్థలో రక్షణ కరువైందని అన్నారు. హెల్త్ కార్డులు అక్రెడేషన్ కార్డులు వెంటనే అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలని, జర్నలిస్టులపై జరు గుతున్న దాడులకు నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని,ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని,మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించాలని, ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 24న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**పర్వతగిరి,ఫిబ్రవరి 22,(జనంసాక్షి) :** శనివారం రోజు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా డిఈఓగా ఆర్జేడిగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కటి ప్రదర్శన చేశారు.డిఈఓగా మాడుగుల అభిరామ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మాలోతు యాకూబ్ ,ఆర్జేడీ గా, టీ. ఆశ్రిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా చరణ్ తేజ్,రాజేశ్వర్,ధనుషా, హిమాంషు,ఎల్ వెంకన్న, మూడు అఖిల్,భానోతు ఉదయశ్రీ ,బి దివ్య,బి బాబు, మణికంఠ మొదలగు 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వారి వారి విధులను సక్రమంగా వ్యవహరించారనీ.. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు పాఠశాల పరిపాలన విధానాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారని ఇది వారి జీవితంలో మరుపురాని రోజుగా నిలిచిపోతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు తెలిపారు. పాఠశాల పరిపాలన మరియు బోధనలో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కే శ్రీధర్ మరియు న్యాయ నిర్ణేతలుగా ఏ మనోహర్, టీ.శాన్తికిరన్, వి ,పరశురాములు, రాధా కృష్ణ కుమారి,డి.రవికుమార్,ఆ. వెంకన్న,సౌఖ,రమేష్ బాబు రాజ్యలక్ష్మి మొదలగువారు వ్యవహరించారు.

# క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుంది

- బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, (జనంసాక్షి) :** క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుందని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్ అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో పూదరి సత్యనారాయణ గౌడ్ స్మారక క్రికెట్ టోర్నీ ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై దృష్టి సారించి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని అన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజం అని, గెలిచిన వారు పొంగి పోవద్దని, ఓడిన వారు క్రుంగి పోవద్దని అన్నారు. గెలిచిన వారు మరింత రాణించేందుకు కృషి చేయాలని, ఓడిన వారు తమ తప్పులను గుర్తించి మళ్ళీ అలాంటి తప్పులను చేయకుండా గెలుపొందడానికి ప్రణాళిక వేసుకొని గెలుపు బాటన పయనించాలని సూచించారు. యువత కేవలం క్రికెట్ పైనే కాకుండా అథ్లెటిక్స్ లాంటి వాటిపై కూడా దృష్టి సారించి అందులోను ప్రతిభ చాటలని సూచించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడవాలని బోధించారు. అనంతరం టోర్నమెంట్ ఫైనల్లో గెలిచిన జట్టుకు బహుమతులు అందజేశారు. ఫైనల్లో నెన్నెల, బీమారం జట్లు తలపడాగా నెన్నెల జట్టు పది ఓవర్లలో 88 పరుగులు సాధించగా బీమారం జట్టు 80 పరుగులు చేసి 8 పరుగుల తేడాతో ఓటమి చెందింది. ఫైనల్ విజేత నెన్నెల జట్టుకు షీల్డ్ తో పాటు ఇరవై వేల రూపాయల నగదు, రన్నరప్ జట్టు బీమారంకు షీల్డ్‌తో పాటు పది వేల రూపాయల నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో నెన్నెల ఎస్సై కుందారపు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అమ్జద్, టోర్నమెంట్ నిర్వాహకులు పూదరి అంజన్న గౌడ్, పూదరి నరేష్ గౌడ్, పూదరి సురేష్ గౌడ్, ఆర్గనైజర్లు దరావత్ సోని రమేష్, చోటు సమద్ పాషా, ముత్యంపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా ఆహార భద్రత వారోత్సవాలు



**దస్తురాబాద్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రేవోజిపేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ఘనంగా ఆహార భద్రత వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు మహేష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సరైన ఆహార పదార్థాలపై అవగాహనా ఏర్పాటు చేసామని తెలిపారు. పిల్లలు జంక్ ఫుడ్ తినడం వల్ల వచ్చే అనర్థాలను తెలియచేశామని తెలిపారు. మన ప్రాంతాల్లో దొరికే మంచి మంచి ఆహార పదార్థాలలో ఉండే పోషకాల గురించి తెలియ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రైతులకు సాగునీరు అందించాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** ఎండాకాలంలో రైతుల పంట పొలాలు ఎండిపోకుండా, రైతులకు సాగునీరు సరఫరా చేయాలని ఇరిగేషన్ శాఖ ఉన్నత అధికారులతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఫోన్ ద్వారా మాట్లాడారు. రైతుల పంట పొలాలు ఎండిపోకుండా సమస్యలను గుర్తించి, సాగునీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, ముఖ్యంగా నీటి కొరత కారణంగా పంటల పరిస్థితి దృష్ట్యా, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు, ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు, ఇది ఒక విస్తృత సమస్య కావడంతో అధికారులు ప్రతిభతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, రైతుల కోసం మనం అండగా నిలవాలని కోరారు.నీరు అందరికీ సమానంగా, క్రమంగా సమయానుకూలంగా చేరవలసిన అవసరం ఉందన్నారు, రైతులకు ఎదురయ్యే అనేక కష్టాలను తగ్గించడానికి, వారి పంటలను సంరక్షించడానికి, పంట పొలాలకు సాగునీరు అందించి వారికి అండగా నిలవాలని అన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**నూగూర్ వెంకటాపురం, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** మద్యానికి బానిసగా మారి పురుగుల మందు తాగి ఒక యువకుడు మృతి చెందిన ఘటన వెంకటాపురం మండలంలో చోటు చేసుకుంది. వివరలోకి వెళ్తే వెంకటాపురం గ్రామానికి చెందిన చింతం శ్రీకాంత్ (24 )తండ్రి రవి అనే వ్యక్తి కూలి పని చేస్తూ జీవనం కొనసాగించే వాడు.గత మూడు రోజులుగా పనికి వెళ్లకుండా మద్యం సేవిస్తూ ఇంటికి వస్తున్నాడని.తన భార్య చింతం రమ్య మందలించగా మనస్థాపానికి గురై, శుక్రవారం నాడు సాయంత్రం 7 గంటల సమయంలో గుర్తుతెలియని పురుగుల మందు సేవించగా అతని స్నేహితుడైన పూజారి రవి గుర్తించి కుటుంబ సభ్యులకు తెలియపరచి అక్కడి నుంచి వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లగా ఈరోజు ఉదయం తెల్లవారుజామున 5:00 సమయంలో చికిత్స పొందుతూ చింతం శ్రీకాంత్ మృతి చెందడం జరిగింది. ఈ ఘటనపై తన తల్లి అయినా చింతం లలిత లేటు రవి వయసు:45 సంవత్సరాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె తిరుపతి రావు తెలిపారు.

# నివాసగృహం స్వాధీనం చేసుకున్న అధికారులు





**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం రామన్నపేట వరంగల్ టౌన్ దేవాలయము చెందిన హౌస్ నెంబర్ 15-5-20/ ఏ,15-5-20 లను ఈరోజు తేదీ 22-02-25 శనివారం రోజున తహసిల్దార్ వరంగల్ సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జిల్లా సమక్షంలో పదవి విరమణ చేసి ఐదు సంవత్సరాలు అయినందుకు దేవాలయమునకు అప్పగించకుండా ఉన్న నివాస గృహములకు స్వాధీన పరచుకొని సీలు వేయనైనది ఇట్టి కార్యక్రమంలో దేవాలయ శాఖ పరిశీలకులు వరంగల్ విభాగం వారు కార్య నిర్వహణ అధికారులు మరియు సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నరేందర్ రెడ్డిను భారీ మెజారిటీతో గెలిపించండి

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్,(జనంసాక్షి) :**రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పట్టబద్రులు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సి అభ్యర్థి నరేందర్ రెడ్డిను గెలిపించడానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సుందర్ రాజు కోసం ప్రచారం చేస్తున్న మెపా రాష్ట్ర కమిటీ

- సుందర రాజు యాదవ్ గెలుపు ఖాయం
- మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు ఖాయం అయినట్లే అని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు నీరటి రాజు ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, బీసీ నేత దేగల శ్రీనివాస్ ముదిరాజ్‌తో పాటు మెపా కమిటీ సభ్యులు దుగ్గొండి మండలంలోని నాచిన పెల్లి, లక్ష్మీపురం, దుగ్గొండి మండల కేంద్రం, లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి బహుజన నేత, తెలంగాణ ఉద్యమ నేత సుందర్ రాజు యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేసినట్లు మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ తెలిపారు. అనంతరం దేగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని, బీసీ బిడ్డ సుందర్ రాజ్ యాదవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలికి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలబోయిన కుమారస్వామి యాదవ్,చరక నారాయణ, పవన్,పొన్నం రాజు,పెండ్యాల కృష్ణ, వీరేశంలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి,ఫిబ్రవరి 22(జనంసాక్షి):**రాయపర్తి మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన పట్ల సోమయ్య,మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి సారయ్య,జక్కుల సారంగం,కొండూరు గ్రామానికి చెందిన చిర్ర నితిన్‌లు పలు కారణాలతో మరణించగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు వారి పార్థివదేహాలను సందర్శించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి దామోదర్,మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెరా కళ్యాణ్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్,మండల ముఖ్య నాయకులు ఊల్లెంగుల నర్సయ్య,రెంటాల గోవర్ధన్ రేడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లేతాకుల సుమతి యాదవరెడ్డి,ఐరెడ్డి ఎల్లారెడ్డి,ఈదులకంటి మైపాల్ రెడ్డి,చిర్ర మల్లయ్య,బండి కుమార్,సుతారి యాదగిరి,గడ్డం సుధాకర్, గిరగాని రాజు,స్థానిక నాయకులు నాయకులు పాల్గొన్నారు.

# కాటారం మండల సమీప అడవుల్లో పెద్దపులి సంచారం

- బైకులను పక్కనపెట్టి బస్సుల్లో ప్రయాణం

**కాటారం, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల సమీప అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారంతో ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పొలం పనులకు వెళ్లడానికి భయంతో జంకుతూ ఇంటివద్దనే ఉంటున్నారు. కాటారం మహదేవ పూర్ రహదారి మధ్యలో శనివారం మిట్ట మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పెద్దపులి సంచారాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన వాహనదారులు గుండెలను అరచేతుల పెట్టుకొని ప్రయాణించారు. కాటారం నుంచి మహాదేపూర్ వైపు వెళుతున్న బొలెరో వాహనాన్ని సమీపించిన పెద్దపులిని గమనించిన సదరు వాహనదారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని అతి చాకచక్యంగా వాహనాన్ని ముందుకు కదిలించినట్లు తెలిపారు. గడిచిన వారం రోజుల నుంచి కాటారం మండలం నస్తూరు పెల్లి, గుండ్రాత్ పెల్లి, మహదేవపూర్ మండలం కుంట్లం, పలుగుల, బీరసాగర్ ప్రాంతాల్లో సంచరించిన పెద్దపులి తాజాగా శనివారం మధ్యాహ్నం పూట కాటారం మహాదేవపూర్ 353 (సి) జాతీయ రహదారిపై రోడ్డు దాటిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. నస్తురు పెల్లి అడవిలో రోడ్డు దాటిన పెద్దపులి ఇటు కాటారం మండలం మద్రిపల్లి, ప్రతాపగిరి గుట్టల్లోకి లేదా మహాదేవపూర్ మండలం బొమ్మపూర్, రాపల్లి కోట గుట్టలోకి వెళ్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ విషయం దావనంలా వ్యాప్తి చెందడంతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. మహాదేవపూర్ ప్రాంతం నుంచి కాటారంకు వస్తున్న ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను పక్కనపెట్టి బస్సులలో ప్రయాణించారు. అలాగే కాటారం సమీప ప్రాంతాల ప్రజలు మహాదేవపూర్ వైపు ప్రయాణాలను కొద్దిసేపు సడలించుకున్నారు. ఇది ఇలా ఉండగా అటవీ శాఖ అధికారులు తిరిగిన పులియొక్క జాడను కనిపెట్టలేదని ఈ ప్రాంత ప్రజలు అనుకుంటున్నారు.

# నేడే గురుకుల ప్రవేశ పరీక్ష

- అన్ని ఏర్పాట్లు చేశామన్న ప్రిన్సిపాల్ కిరణ్మయి



**వాజేడు,(జనంసాక్షి) :** నేడు గురుకుల ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష ఆదివారం వాజేడు మండల కేంద్రం, వెంకటాపురం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నందు జరగనున్నాయి. ఐదవ తరగతి కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ కిరణ్మయి తెలిపారు. ఇక్కడ 175 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఆమె తెలిపారు. విద్యార్థులు ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని 11 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని తెలిపారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్‌తో పాటు బ్లూ బాల్ పాయింట్ పెన్నులు,పరీక్ష ప్యాడ్ తెచ్చుకోవాలన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న తార్ వాహనం



భూపాలపల్లి, ఫిబ్రవరి 22 (జనం సాక్షి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి నుంచి పరకాలకు వెళ్లే నేషనల్ హైవే ప్రక్కన, ఆగి ఉన్న లారీనీ అదుపుతప్పి తార్ వాహనం లారీ ఢీకొన్న ఘటన ,భూపాలపల్లిలోని పెట్రోల్ పంపు దగ్గర శుక్రవారం సాయంత్రం జరగగా వాహనంలో నలుగురు వ్యక్తులు ఉన్నారు, ఒకరి పరిస్థితి విషమంగా మారిందని. అందరూ స్థానిక హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతున్నట్లు అందిన సమాచారం. రోడ్డు ప్రక్కన లారీలను ఆపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్టుగా స్థానికులు అంటున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 22 , (జనంసాక్షి)** :చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారంరోజును పురస్కరించుకొని శ్రీస్వామి వారి వార కల్యాణము వేదమంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్,ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ ఈవో శ్రీమతి బి లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్,ప్రధాన అర్చకుడు బ్రాహ్మణ పల్లి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజశేఖర్, పాల్గొన్నారు. అన్నప్రసాద దాతలు జగ్గనగారి వెంకటసాయి –,కొంకల నరసింహా రెడ్డి – సరళ వివిధగ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

# దేవరకోటలో ఘనంగా పల్లకిసేవ



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి22,(జనంసాక్షి) :** పట్టణంలోని దేవరకోట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర దేవాలయంలో శనివారం ఉదయం ఆలయ అర్చకులు, ధర్మకర్తల ఆధ్వర్యంలో ఘనంగా పల్లకిసేవ నిర్వహించారు. ప్రధాన అర్చకులు సుప్రభాత సేవ,ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.పగలు హారతి కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతి,అన్నదానం, నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వెంకటేశ్వర స్వాములవారి ఆశీర్వాదం తీసుకోవాలన్నారు .ప్రతి ఒక్కరు దేవాలయం కు వచ్చి హిందు సంస్కృతి, సంప్రదాయలను, హైందవ ధర్మాన్ని కాపాడాలని కోరారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,ఆరే చిరంజీవి, నరేందర్,సంతోష్,భీంరావ్, గుల్లే రాజన్న, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ లను పరిశీలించిన సీఐ





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 22, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని శనివారం బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్ పరిశీలించారు. ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉండటంతో పోలింగ్ బూత్ లోని సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ బూత్‌కు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పదో తరగతి విద్యా ర్థులతో ముచ్చటించారు. పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని అన్నారు. ఒత్తిడితో పరీక్షలు రాయడం వల్ల చదివి గుర్తు పెట్టుకున్న అంశాలు కూడా మరిచిపోయే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి విజయం సాధించాలని అన్నారు. ఆయన వెంట నెన్నెల ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సింగరేణి ఏరియా ఆసుపత్రి

# సమస్యలను పరిష్కరించాలి



**బెల్లంపల్లి,(జనంసాక్షి)** :బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని శనివారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లికి వచ్చిన డైరెక్టర్ పాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత, స్పెషలిస్టుల కొరత, మందుల కొరత అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఏరియా ఆసుపత్రి అన్ని రకాలకు సంబంధించినటువంటి వైద్య నిపుణులతో 200 పడకలతో ఉన్న ఆసుపత్రి నేడు పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. గత సెప్టెంబర్ నుండి అనేక ఆందోళనలు చేపట్టి చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఇచ్చిన హామీలు నీరుగారిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ టీ మణిరాం సింగ్, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి చాంద్ పాషా, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ ఏ మహేందర్, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, (టియుసిఐ) రాష్ట్ర కన్వీనర్ గోగర్ల శంకర్, దుగుట రాజ్ కుమార్, బొల్లు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి



**ములుగు బ్యూరో, ఫిబ్రవరి22 (జనంసాక్షి) :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను శనివారం జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్‌లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి 5 లక్షల ప్రమాద భీమాను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు ఉపయోగించుకోవాలని, ములుగు జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులందరికీ వివరించారు. అదేవిధంగా విలేకరులందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే మన యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్జెయు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్, కోశాధికారి పొన్నాల స్వామి, ఉపాధ్యక్షులు ఏ.నరేష్, హరినాదం, కునూరు మహేందర్, కిరణ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు, కే రాజు, సభ్యులు కె అనిల్ కుమార్, ఎం.సంపత్, కోటిలింగాచారి, సంపంగి సాంబరాజు, కె. రవి, గండ్రత్ విజయాకర్, రమేష్ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలి

- **అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 22 , (జనంసాక్షి) :** మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని నిబంధనల మేరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలో స్టేషన్ ఘన్పూర్ మండలం నమిలిగొండ గ్రామంలో క్షేత్ర స్థాయిలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించా రు. జనగామ జిల్లాలో మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనెల 28వ తేదీ లోపు నిబంధనకు లోబడి రెండు గుంతలు,వై జంక్షన్ ఛాంబర్, డోరు తో సహా పూర్తిస్థాయిలో నిర్మించుకొని వాడుతున్నట్లు లబ్ధిదారుని ఫోటోతో పాటు బ్యాంకు ఖాతా , ఆధార్ కార్డు,ఉపాధి హామీ జాబ్ కార్డు వివరాల జిరాక్స్ ప్రతులని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేసి అంతర్జాలంలో అట్టి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే 12 వేల ప్రోత్సాహకాన్ని పొందాలని, ఒకవేళ ఈ నెల ఫిబ్రవరి 28 లోపు అట్టినిర్మాణం పూర్తి చేసుకోలేని పక్షంలో 12వేల రూపాయల ప్రోత్సాహకాన్ని కోల్పోతా రన్నారు. సకాలంలో స్పందించకపోతే లబ్ధిదారుల కోసం ప్రభుత్వం కేటాయించిననిధులు వృధా అవుతా యని,భవిష్యత్తులో మరుగుదొడ్లు నిర్మించుకోలేని లబ్ధి దారులకు మళ్ళీ నిధులు మంజూరీ కావని స్పష్టం చేశారు. మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. మరుగుదొడ్ల వినియోగం కుటుంబ ఆత్మగౌరవాన్ని కాపాడుతుందని ఇది ప్రతి ఇంటికి అవ సరం అన్నారు. ఎంపిడిఓలు, గ్రామప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులని ఆదేశిస్తూ ఎట్టి పరిస్థితు ల్లోనూ పెండింగ్ మరుగుదొడ్ల బిల్లులను ఈనెల 28 లోపు నిబంధన మేరకు పూర్తి చేయించి, వివరాలని నమోదు చేయించి, పేమెంట్ కొరకు జిల్లా కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో స్వచ్ఛభారత మిషన్ జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్ , అదనపు డీఆర్డీఓ చంద్రశేఖర్, ఎంపిడివో విజయ శ్రీ, ఎంపిఓ నర్సింహారావు ,ఎపిఓ ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శులు యేసు మణి, సునీల్ తదితరులు పాల్గొ న్నారు.

# ఊపందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్ధుల ప్రచారం



**కాటారం, ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన మెదక్,అదిలాబాద్, నిజామబాద్ కరీంనగర్, పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యటకారి సాయన్న ముదిరాజ్ పట్టభద్రుల ఓటర్లు మరియు టీచర్స్ ఓటర్ల మొదటి ప్రాధన్యత ఓటువేసి గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్ కోరారు. నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, పేదవర్గల నుండి ఎదిగిన విద్యావంతుడు,మేధావి,బహుజన బిడ్డ,తన 19సంవత్సరల అసిస్టెంట్ ప్రొపెసర్ ఉద్యోగాన్ని వదలి పెట్టి నిరుద్యోగ పక్షాన,శాసన మండలిలో బలంగావినిపించి ప్రభుత్వన్నీ నిలదీసి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు .రాష్ట్రంలో ప్రభుత్వం మెరుగైనవిద్యావిధానం కోసం,బడ్జెట్ కేటాయించేలా శాసనమండలిలో గళం వినిపించేందుకు నిరుద్యోగుల పక్షానఅండగా పోరాటం చేయడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ప్రసన్నహరికృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. విద్యను కార్పొరేట్ చేసి వ్యాపారంచేస్తూ ఆస్తులు సంపాదించుకోడానికి కొందరు ఎమ్మెల్సీగా కొందరు విద్యాసంస్థల యజమానులు పోటీ చేస్తున్నారని వారు స్వార్ధ ప్రయోజనాల పరమావధిగా భావించే వ్యక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఓటర్లకు సంబంధించిన ఓటర్ లిస్టును పంచడం జరిగినది.

# బాధిత కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి,ఫిబ్రవరి 21(జనంసాక్షి):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జక్కుల కొమురయ్య అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివా దేహానికి పూల మాల వేసి,నివాళ్లు అర్పించి,తక్షణ సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.అనంతరం తాజా మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర కుమారుడు చిర్ర నితిన్ మరణించగా ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు.కొత్తూరు గ్రామంలో కందికట్ల యాకమ్మ, గన్నారం గ్రామంలో మొకిటి రిషి ఇటీవల మరణించగా వారి కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,ఆయిల్ క్యాన్ అందించారు.ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన వారిలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజవెల్లి ప్రసాద్,తాజా మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్,కందికట్ల స్వామి,గబ్బేట యాకయ్య,గబ్బేట కొమురయ్య,గుడెల్లి వెంకటయ్య,కోలా సంపత్,బాధ రవి తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కష్టాలతో రైతులు ఆందోళన



**కొత్తగూడ, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని సాధిరెడ్డి పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఎంచగూడ గ్రామానికి చెందిన రైతులు ఆందోళన చేశారు. గత 20 రోజులుగా విద్యుత్ ఇవ్వడం లేదని రైతులు బోరున విలపించారు.విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్న ఎవ్వరు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.లేని పక్షంలో మరింత ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ



**చిట్యాల, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** చిట్యాల మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొకె ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరు మొగిలి, ప్రధాన కార్యదర్శి గజనాల మహేందర్, ఉపాధ్యక్షులు చింతల మహేందర్, సహాయ కార్యదర్శి సామల ధనుంజయ, కోశాధికారి బుర్ర చక్రపాణి, కార్యవర్గ సభ్యులు ఆకుల హరీష్, రామచందర్ (చందు), చింతకింది శ్రీనివాస్, కోడెల సదానందం, గుర్రపు శంకర్.

# ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ బిజెపి

- **బిజెపి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల సమస్యలపై బిజెపి నిరంతరం పోరాటం చేస్తుందని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సహకారంతో ఉపాధ్యాయుల యొక్క హక్కుల కోసం బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు.శనివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఉపా ధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశ ంలో ఆయన మాట్లాడుతూ. గతంలో 317 GO విషయంలో అప్పటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దీక్షలు చేసి జైలు పాలయ్యారు అని అన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నాయకులు, కార్యకర్తలుపై ఎన్ని కేసులు పెట్టిన వెనుక అడుగు వేయకుండా ఉపాధ్యాయుల పక్షాన పోరాటం చేశామని తెలిపారు. కాబట్టి ఉపాధ్యాయిల పక్షాన ఉంటున్న బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ సమస్యలు మండలిలో గళం వినిపించడానికి ఒక్క అవకాశం ఇచ్చి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, ఆకుల అశోక్ వర్ధన్, తుల ఆంజనేయులు, అమిరిశెట్టి రాజ్ కుమార్, రాచర్ల సంతోష్, అక్కల రమేష్, పల్లి రాకేష్, బుద్దారపు రాజమౌళి, దీక్షితులు, రాజబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ పరీక్ష

- **స్టూడెంట్ ఫెడరేషన్‌లో కొత్త ఆలోచన**
- **విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడం ఎస్ఎఫ్ఐ ప్రధాన ఉద్దేశం: బొడ్డు స్మరణ్**





**కాటారం, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడం ఎస్ఎఫ్ఐ ప్రధాన ఉద్దేశం అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ అన్నారు. శనివారం మండలం లోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు స్మరన్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు అంటే పదో తరగతి విద్యార్థులు భయం పోగొట్టి, ఆత్మవిశ్వాసం పెంచడం, పరీక్ష నమూనాపై అవగాహనకు ఈ పరీక్షలు దోహదపడుతుం దన్నారు. విద్యార్థులు చదువుకున్న కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పదిలో 100% ఉత్తీర్ణత సాధించాలని పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. చదువు అన్నింటికి మార్గమని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగ బలోపేతానికై విద్య విధానాన్ని అమలు చేయాలని అధ్యయనం పోరాటం నినాదంతో ఎల్లప్పుడు పోరాటలే కాకుండా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శ్రావణ్, మండల అధ్యక్షులు టి సాగర్, మండల కార్యదర్శి రచన పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం
# పోరాటాలకు సిద్ధం కావాలి

- ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలి..
- టిడబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్.

**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలనీ,ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలనీ టిడబ్ల్యూ జెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ పిలుపునిచారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చోరువ చూపాలని అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో పిట్టల మధుసూదన్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పాత్రికేయులు పనిచేస్తూ దారిద్ర రేఖకు దిగువన కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలోనూ జర్నలిస్టులదే కీలక పాత్ర అని అన్నారు. ఈ విధంగా ప్రజాసేవలో ఎందరో పాత్రికేయులు సంవత్సరాల తరబడి సేవలు అందిస్తూ



ఆర్థిక ఇబ్బందులతో సతమౌతమవుతున్నారని అన్నారు. సామాజికంగా నేడు రాజకీయ పార్టీలు, గుత్తేదారులు, చాలా ఇస్తున్న ఆధిపత్యంలో ఎందరో వర్కింగ్ జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. వయసు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులకు కూడ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పరిష్కారం కోసం ప్రభుత్వాల సాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులకు వ్యవస్థలో రక్షణ కరువైందని అన్నారు. హెల్త్ కార్డులు అక్రిడేషన్ కార్డులు వెంటనే అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 24న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సీతారాంపురం పాఠశాలలో ఎంఈవో తనిఖీ



**మరిపెడ, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం ను మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేసి రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆపార్ ఐడిలు 98% పూర్తి చేసినందుకు గాను ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థులు ఆధార్ వాలిడేషన్ చేసి ఆపార్ ఐడిలు పూర్తిచేయాలని అన్నారు.విద్యార్థుల సంఖ్యను ఇంకా పెంచి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు. సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్,పాఠశాల ఉపాధ్యాయులు మంగిలాల్, లింగాల మహేష్ గౌడ్ సందీప్, వెంకటేశ్వరావు, కవిత, సారిక, సిఆర్పీ రమేష్ తదితరులు ఉన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు



**ఏటూరునాగారం, ఫిబ్రవరి 22(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరును అకస్మికతనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకై, రోజూ వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వల గదిని, ల్యాబ్ టెక్నీషియన్ రూమును, రిజిస్టర్ లను పరిశీలించారు. అటు తర్వాత సిబ్బందితో మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, లేనియెడల శాఖ పరమైన కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, స్టాఫ్ నర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం



స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 22 , (జనం సాక్షి) : డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థా నంలో చేపడుతున్న ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి శనివారం రోజున కుంభం గణేష్ లావణ్య దంపతులు 25 వేల రూపాయలు విరాళం అందించా రు. ఈ విరాళం డబ్బులను ఆలయ ప్రధాన అర్చకుడు కలకోట రామానుజాచార్యులకి అందజేశారు. విరాళం అందజేసిన గణేష్ లావణ్య దంపతులను ఆలయ అర్చకుడితో పాటు భక్తులు ధన్యవాదములు తెలిపి వారి కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగిందన్నారు.

## జనగామ జిల్లా ఆస్మా అధ్యక్షుడిగా ఓరుగంటి సంతోష్ కుమార్

**జనగామ ప్రతినిధి, ఫిబ్రవరి 22(జనంసాక్షి ):** జనగామ జిల్లా కేంద్రంలో జనగామ జిల్లా కరాటే, కుంగ్ ఫు, టైక్వాండో, కు సంబంధించిన సీనియర్ మాస్టర్లు ఏర్పాటు చేసిన సమావేశంలో మాస్టర్లు ఎండి సలీం పాషా, పెసరు సారయ్యల ఆధ్వర్యంలో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీకి చెందిన మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ను జిల్లా అధ్యక్షులుగా, టైక్వాండో అకాడమీకి చెందిన ఎండి అబ్బాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమిక్ చెందిన ప్రణయ్ కోశాధికారిగా ఎన్నుకున్నారు. అలాగే న్యూ స్టార్ చైనీస్ కుంఫు అకాడమీకి చెందిన ఎండి సలీం పాషా జిల్లా ఆస్మో చైర్మన్ గా, గౌరవ సలహాదారులు గా షావలిన్ డ్రంకెన్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్ పెసరు సారయ్య ఎన్నిక కాగా కుంగ్ ఫూ డో అకాడమీకి చెందిన వంగ



శ్రీనివాస్, రెడ్ స్టార్ కుంగ్ ఫు అకాడమీకి చెందిన బి బాలు కుమార్, జేకేఎస్ అకాడమీకి చెందిన బెజరమైన శ్రీనివాస్ లు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా ఓరుగంటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యలలో గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితీసి కరాటే బలోపేతానికి కృషి చేస్తానని, కరాటే మాస్టర్ల సమస్యలపై పోరాడుతానని, తనమీద నమ్మకంతో ఇచ్చిన భాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని మాస్టర్లందరికీ కృతజతలు తెలియజేశారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఖానాపూర్ చాయ్ పే చర్చ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపిస్తూ ప్రజలను మోసం చేసి అవినీతికి పాల్పడుతుందని భాజపా కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు శనివారం సాయంత్రం స్థానిక జగన్నాథ్ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన చాయి పే చర్చ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఓటర్లతో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వారి పదవి విరమణ పొంది రెండు మూడు సంవత్సరాలు అయినా వారికి అందాల్సిన రిటైర్మెంట్ డబ్బులు కూడా అందించలేక పోతుందని ప్రజా సమస్యలపై ఉపాధ్యాయ సమస్యలపై ఏనాడు అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్చించిన దాఖలు లేవని ఆయన అన్నారు ఉద్యోగులకు అందాల్సిన ఐదు డిఏలు కూడా ఇప్పటివరకు చేయలేదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రాడ్యుయేట్ ఓటర్లతో ముఖాముఖి లో ఖానాపూర్ సమస్యలపై ఆయన చర్చించారు.

## మృతుల కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ



**మల్హార్, ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** మండలంలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దుద్దిళ్ళ పోసక్క, బోడ సమ్మక్కల కుటుంబాలను శనివారం బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరమార్శించి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం

నరసింహులపేట ఫిబ్రవరి 22 (జనం సాక్షి): నర్సింహులపేట మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాల డ్రైవర్లు యజమానులపై కేసు నమోదు చేశారు. ఎర్రచక్రుతండకు చెందిన జాటోతు శ్రీనుకు చెందిన మొదటి ట్రాక్టర్‌ను నర్సింహులపేటలో ఇసుక రవాణా చేస్తుండగా అడ్డగించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, దుబ్బతండకు చెందిన జాటోతు రాజుకు చెందిన రెండవ ట్రాక్టర్‌ను కొమ్ములవంచ శివారులోని పడమటిగూడెంలో స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు కోసం రెండు ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించారు. సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోతు సురేష్ అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాలను నివేదించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తమ గ్రామాల్లో జరిగే ఏవైనా కార్యకలాపాల గురించి



100కు డయల్ చేయడం ద్వారా సమాచారం అందించాలని కోరారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి సహజ వనరులను రక్షించడానికి పోలీసుల నిబద్ధతను ఈ ఆపరేషన్ ప్రతిబింబిస్తుంది. అధికారులు తీసుకున్న వేగవంతమైన చర్య అటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొన్న వారిని నిరోధించడానికి ఉపయోగపడుతుంది.